# మృతుని కుటుంబానికి న్యాయం చేయాలి - హ్యూమన్ రైట్స్ సభ్యులు

యాడికి, మార్చి 31 ప్రభాతవార్త

యాడికి మండలం బోయరెడ్డిపల్లి వద్ద వున్న అదాని సిమెంట్ ఫ్యాక్టరీలో గత ఏడాది డిసెంబరు 18న కూలర్‌లో మరమ్మతులు చేస్తుండగా జరిగిన ప్రమాదంలో ఐదుగురు తీవ్రంగా గాయపడగా, ఒకరు మృతిచెందారు. తీవ్రంగా గాయపడిన ఉద్యోగి నిట్టూరు గ్రామానికి చెందిన గూడూరు షణ్ముకానందరెడ్డి (30) బెంగళూరులో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మరమ్మతులు చేపట్టడానికి వెళ్లిన కార్మికులు కూలర్ తలుపు లను ఒక్కసారిగా తెరవడంతో నిప్పుకణికలు ఎగిరి వారిపై పడ్డాయి. గాయపడ్డ షణ్ముకానందరెడ్డిని చికిత్స నిమిత్తం అనంతపురం తరలించారు. మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలించగా మూడున్నర నెలలుగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. విషయం తెలుకున్న పిహెచ్‌ఆర్‌సి సభ్యులు అదాని సిమెంట్ ఫ్యాక్టరీ హెచ్‌ఆర్ సత్యశ్రీనివాస్‌ను కలిసి మృతుని కుటుబానికి న్యాయం చేశారా అని అడుగగా కనీసం సమాధానం కూడా చెప్పలేదని మండిపడ్డారు. మృతుని కుటుంబీకులను కలిసి వారి కోరిక మేరకు న్యాయ పోరాటం చేస్తామన్నారు. తరచు ప్రమాదాలు జరుగుతున్నా యాజమాన్యం డబ్బుతో ప్రజల ప్రాణాలను కొంటూ నిర్లక్ష్యం వహిస్తోందని, సిమెంట్ కర్మాగారంలో జరిగిన ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని అదాని సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ పీపుల్ హ్యూమన్ రైట్స్ జనరల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సుధాకర్‌రెడ్డి, పీపుల్ హ్యూమన్ రైట్స్ స్టేట్ జనరల్ సెక్రెటరీ గుండా నారాయణస్వామి, పీపుల్స్ హ్యూమన్ రేట్స్ జిల్లా ప్రెసిడెంట్ విశ్వనాథ్, జిల్లా సెక్రెటరీ లింగం చంద్రశేఖర్, జాయింట్ సెక్రటరీ కుందా లక్ష్మినారాయణ, తాడిపత్రి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మార్కె మురళి, సెక్రటరీ చింతా తిరుమలేష్, జాయింట్ సెక్రటరీ మూలింటి శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతున్న హ్యూమన్‌రైట్స్ సభ్యులు

# భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

యాడికి, మార్చి 31 ప్రభాతవార్త

మండలంలోని యాడికి, రాయలచెరువు, చందన, నిట్టూరు, వేములపాడు తదితర గ్రామాల్లో సోమవారం ముస్లిం సోదర సోదరీమణులు అత్యంత భక్తిశ్రద్ధలతో రంజాన్ పర్వదినాన్ని నిర్వహించుకున్నారు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులు సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈద్గాలో మత పెద్దలు రంజాన్ మాసము, పర్వదిన విశిష్టత గురించి వివరించారు. అల్లా కరుణామయుడని, దయామయుడని, పేదలకు నిరుపేదలకు తమ వంతు ఆర్థిక చేయూతను అందించాలని, దాన గుణముతో పాటు సేవా తత్పరతను చాటుకోవాలని, కఠిన ఉపవాస దీక్ష ఆకలి గుణాన్ని తెలియజేస్తుందని, అందువల్ల ఆకలితో వున్న వారికి ఆహారము అందిస్తే అల్లా సైతం తృప్తి పొందుతాడని తదితర ఆధ్యాత్మిక వచనాలు వివరించారు. ప్రార్థనల అనంతరం ఈద్ ముబారక్ అంటూ ముస్లిం సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియచేసుకున్నారు. వేసవిని దృష్టిలో వుంచుకొని ప్రత్యేక ప్రార్థనలకు వందలాదిగా తరలివచ్చిన ముస్లిం సోదరులకు ఈ సందర్భంగా చల్లని మజ్జిగ, పానీ యాలను ముస్లిం యువత ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం విశేషం.


ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లిం సోదరులు


మజ్జిగ పంపిణీ చేస్తున్న ముస్లింయువత

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకుందాం
## - అంబేద్కర్ విగ్రహ స్థాపన కమిటీ పిలుపు

అమడగూరు, మార్చి 31 ప్రభాతవార్త

ఈ నెల 14వతేదీన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకుందామని అంబేద్కర్ విగ్రహ స్థాపన కమిటీ పిలుపునిచ్చింది. సోమవారం అమడగూరు మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ స్థాపన కమిటీ అధ్యక్షులు ఎల్లంరాజు, కార్యదర్శి నరసింహులు, ఉపాధ్యక్షులు కె.గంగాధర్ ఆధ్వర్యంలో మండల కమిటీ సభ్యులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీన అమడగూరు మండల కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంపై వారు చర్చించారు. మండల వ్యాప్తంగా విచ్చేసిన ఎస్‌సి, ఎస్‌టి సభ్యుల నుండి సలహాలను తీసుకున్నారు. అలాగే విగ్రహావిష్కరణకు ఎవరెవరిని ముఖ్య అతిథులుగా ఆహ్వానించాలని కమిటీ సభ్యులు తీర్మానించారు.

అనంతరం అంబేద్కర్ విగ్రహ స్థాపన ప్రాంతాన్ని రాష్ట్ర అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ డైరెక్టర్ కాలేనాయక్, ఎంఆర్‌పిఎస్ మండల నాయకులు రామాంజులు, టిడిపి నాయ కులు నంజప్ప, చంద్ర లు పరిశీలించి పలు సూచనలు చేశారు. అంబేద్కర్ విగ్రహావిష్కరణ పనులు చురుగ్గా సాగుతున్నాయని వారు ఆనందం వ్యక్తం చేశారు. అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి వందలాది మంది తరలివచ్చి కార్యక్ర మాన్ని దిగ్విజయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమ ంలో అంబేద్కర్ విగ్రహావి ష్కరణ కమిటీ సభ్యులు, ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు ఏ.రామాం జులు, ఉత్తప్ప, సురేష్, చంద్రశేఖర్, రామకృష్ణ, సి.శ్రీనివాసులు, చలపతి, బావయ్య, శ్రీనివాసులు, నాగభూషణం, నాగప్ప, నాగేంద్ర, రమేష్, రవిచంద్ర, రమణనాయక్, తదితరులు పాల్గొన్నారు.


అంబేద్కర్ విగ్రహ స్థాపన కమిటీ వారు

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు పకడ్బందీగా జరగాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటి

తనకల్లు, మార్చి 31 ప్రభాతవార్త:

తనకల్లు మండలంలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటి సభ్యులు చెరుకూరి గంగులయ్య, రాంప్రసాద్ నాయక్ మాట్లాడుతూ తాండాలలోనూ, భూ ఆక్రమణలు, కుల వివక్షలు, దాడులు, కేసుల కట్టకుండా కాలయాపన చేయడం, కౌంటర్ కేసులు కట్టడం, ప్రతి నెలా 30వ తేదీన పిసిఆర్( సివిల్ రైట్స్ మిటింగ్) పెట్టకపోవడం, కట్టిన కేసుల పైన వెంటనే 41సి ఆర్‌పిఎస్ కింద స్టేషన్ బెయిల్ ఇవ్వడం, ఈ మధ్యకాలంలో తలుపుల మండలంలో మరియు ఓడిసి మండలంలో దళిత విద్యార్థుల పైన జరిగిన అఘాయిత్యాలను నిర్లక్ష్యం వహించడం, మరి ముఖ్యంగా రెవెన్యూ రకరకాల సమస్యల విషయంలో ఎన్ని ఆర్జీలు ఇచ్చినా ఎన్ని స్పందనలు ఇచ్చినా పరిష్కారం మాత్రం జరగేలేదని, సంవత్సరాల కొద్దీ తిరుగుతున్నారన్నారు. ప్రజా దర్బార్ లాడ్జిలు ఇవ్వడం ఇంటికి రావడం, రెవెన్యూ హై అధికారులు ఎన్ని సమస్యలు పరిష్కారమైనాయి?, ఏమి జరుగుతున్నది?, అని పరిశీలించి పర్యవేక్షణ జరగలేదన్నారు. పై అధికారులు చెప్పినప్పటికి కింది అధికారులు తిప్పుతూనే ఉన్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులు పైన కాంపెన్సేషన్ ఇవ్వలేదని, వీటిలో మరీ ముఖ్యంగా మర్డర్ కేసులకు, లైంగిక దాడికి, గురైన బాధితులకు కేసులకు ఫస్ట్ ప్రియారిటి ఇచ్చి కాంపిటేషన్ వెంటనే ఇవ్వలేదన్నారు. పైన తెలిపిన సమస్యల పైన పై అధికారులు అందరూ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని, ఇలా పరిష్కారం చేయని అధికారుల పైన వెంట వెంటనే జిల్లా కలెక్టర్‌కు, ఎస్పీకి, ప్రజా సమస్యల పరిష్కారం నందు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి సభ్యులు డాక్టర్ చెరుకూరి గంగులయ్య, రాంప్రసాద్ నాయక్ తెలిపారు.


మాట్లాడుతున్న ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటి సభ్యులు

# నాగాభరణ అలంకరణలో శ్రీబుగ్గరామలింగేశ్వరుడు

తాడిపత్రిటౌన్, మార్చి 31 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి సోమవారం నాగాభరణ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఆలయ అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్ శర్మలు స్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పూలమాలలతో పాటు నాగాభరణంతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకు మార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీ తారామలక్ష్మణ ఆంజనేయ స్వామికి, నవగ్రహాలకు అర్చకులు నందుస్వామి, రామకృష్ణశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజనేయులు, కమిటీ సభ్యులు చంద్రమోహన్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.


శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామిని అలంకరించిన దృశ్యం

# వేములపాడులో రాతిదూలం లాగుడు పోటీలు

యాడికి, మార్చి 31 ప్రభాతవార్త

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని వేములపాడు గ్రామంలో సోమవారం వృషభరాజములచే రాతిదూలం లాగుడు పోటీలను గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో నిర్వహించారు. దాదాపు 20 జతల వృషభాలు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. ఈ పోటీల్లో మొదటి బహుమతి రామాంజనేయులు వృషభాలు గెలుపొందగా దాత మల్లేశ్వర్‌రెడ్డి బహుమతి అందచేశారు. హనుమన్నకు చెందిన వృషభాలు ద్వితీయ బహుమతి గెలుపొందగా దాత నారాయణ చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేశారు. చిన్న రామాంజనేయులు వృషభాలు తృతీయ బహుమతి గెలుపొందగా దాత ప్రతాపరెడ్డి చేతులమీదుగా బహుమతి ప్రదానం చేశారు. నాగరాజు వృషభాలు నాల్గవ బహుమతి గెలుచుకోగా దాత పెద్దశేషుడు చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేసినట్లు నిర్వాహకులు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రారెడ్డి, హనుమంతరెడ్డి, పెద్దఎత్తున గ్రామపెద్దలు పాల్గొన్నారు.


రాతిదూలం పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

# తాడిపత్రిలో ఘనంగా రంజాన్ వేడుకలు

తాడిపత్రిటౌన్, మార్చి 31 ప్రభాతవార్త

తాడిపత్రిలో రంజాన్ వేడుకలను సోమవారం ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకు న్నారు. రంజాన్ మాసమంతా ముస్లింలు కఠిన ఉపవాస దీక్షలో పాల్గొంటూ నిత్యం అల్లా ధ్యానంలో వుంటూ మండుటెండను సైతం లెక్క చేయకుండా ఉపవాస దీక్షలు కొనసాగించారు. రంజాన్ పర్వదినం సందర్భంగా ఈద్గా మైదానాలు, మసీదుల్లో సామూహిక ప్రార్థనలు, నమాజ్ గావించారు. ప్రజలందరూ సుభిక్షింగా వుండాలని వారు ఆకాంక్షించారు. రంజాన్ పండుగ విశిష్టత గురించి మతగురువులు ముస్లింసోదరులకు వివరి ంచారు. నమాజ్ అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబా రక్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈద్గా మైదానాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు గావించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణ సిఐ సాయిప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.


ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింసోదరులు

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన రమేష్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, మార్చి 31 ప్రభాతవార్త

వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియచేశారు. సోమవారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని పలువురు ముస్లిం సోదరులు రమేష్‌రెడ్డి నివాసానికి చేరుకుని ఆయనకు రంజాన్ శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం రమేష్‌రెడ్డి తాడిపత్రి పట్టణ ముస్లిం సోదరులకు ప్రత్యేకంగా రంజాన్ శుభాకాంక్షలు తెలియచేశారు.


రమేష్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

# కమీషనర్ జబ్బార్‌మియాకు శుభాకాంక్షలు తెలిపిన నబీరసూల్

తాడిపత్రిటౌన్, మార్చి 31 ప్రభాతవార్త

పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా తాడిపత్రికి వచ్చిన గుత్తి మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియాను సోమవారం స్థానిక సిద్దిబాష దర్గా వద్ద సమాచార హక్కు చట్ట పరిరక్షణ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, నూర్‌బాషా ముస్లిం (దూదేకుల) సేవా సంఘం గౌరవాధ్యక్షులు కోటేగంటి నబీరసూల్ మర్యాదపూర్వకంగా కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలియచేశారు. పవిత్ర రంజాన్ పండుగ ప్రతి కుటుంబంలోనూ ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ ఆయన ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియచేశారు.


మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియాకు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

# అంగరంగ వైభవంగా శ్రీలక్ష్మీ కొత్తవెంకటరమణస్వామి కళ్యాణోత్సవం


స్వామివారి కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

యాడికి, మార్చి 31 ప్రభాతవార్త

మండలంలోని కమలపాడు పంచాయతీ చింతలాయపల్లి గ్రామ సమీపంలో వెలసిన శ్రీలక్ష్మీ కొత్తవెంకటరమణస్వామి ఆలయంలో సోమవారం స్వామివారి కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. పండితులు హరి, పవన్‌స్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమ నిర్వహణ గంగవరం కుటుంబ సభ్యులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గంగవరం చంద్రయ్య, శ్రీధర్, శేఖర్, పవన్, రాజా, గుణ, రవ్వ మోహన్, బాల పుల్లయ్య, పుల్లయ్య, రాము, నితిన్, శ్రీహరి, మహేష్, మధు, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీచౌడేశ్వరి అమ్మవారి ఊరేగింపు

అమడగూరు, మార్చి 31 ప్రభాతవార్త

అమడుగురు పంచాయతీ ఏ.కొత్తపల్లి బొబ్బిలికోట గ్రామంలో సోమవారం శ్రీచౌడేశ్వరి అమ్మవారి ఊరేగింపు గ్రామపెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి గ్రామస్తులు పట్టువస్త్రాలు సమర్పించి కాయ కర్పూరాలు సమర్పించి ప్రసాదాలు పంచిపెట్టారు. ఏడాదికి ఒకసారి అమ్మవారి ఊరేగింపు జరుగుతున్న సందర్భంగా గ్రామంలోని ప్రజలు భజనలు, కోలాటాలు, తదితర కార్యక్రమాలతో తెల్లవారుజాము వరకు అమ్మవారి చుట్టూ తిరుగుతూ ఆనందం వ్యక్తం చేశారు. శ్రీచౌడేశ్వరి అమ్మవారికి కనీవిని ఎరుగని రీతిలో ఏ.కొత్తపల్లి బొబ్బిలికోట గ్రామస్తులు ప్రతి సంవత్సరం ఘనంగా స్వాగతం పలికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ అటు అమ్మవారికి ఇటు గ్రామస్తులకు ఎంతో సంతోష సంప్రదాయం పరంగా కార్యక్రమం నెరవేస్తారు.


అమ్మ వారిని ఊరేగిస్తున్న దృశ్యం

# చలివేంద్రం ప్రారంభం

కదిరి, మార్చి 31 ప్రభాతవార్త

కదిరి మున్సిపల్ పరిధిలోని కదిరి-హిందూపురం ప్రధాన రహదారి ముందు డిఎస్పీ ఆవరణలో చలివేంద్రాన్ని డిఎస్పీ శివనారాయణస్వామి సోమ వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.. వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజల నిమిత్తం, ప్రధాన రహదారి గుండా వెళ్లే ప్రయాణికుల కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని ప్రజలు ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో డిఎస్పీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న డిఎస్పీ

# ఉపయోగానికి ఉపయోగపడని ప్రభుత్వ బిల్డింగ్

నంబులపూలకుంట, మార్చి 31 ప్రభాతవార్త

వంకమద్ది గ్రామం దాదాపు 15 సంవత్సరాలు క్రిందట గ్రామ సచివాలయం కోసం లక్షలాది రూపాయలతో ప్రభుత్వ నిధులతో నిర్మించడం జరిగింది. అప్పుడు నుండి ఇప్పుడు వరకు ఎలాంటి ఉపయోగానికి ఉపయోగపడును ప్రభుత్వ బిల్డింగ్ లాగా నిలిచిపోయింది. ఇప్పుడుకైనా అధికారులు నాయకులు స్పందించి ఆ గ్రామం గ్రాంట్ గాని ఇతర గ్రాంట్ ద్వారా గాని బిల్డింగ్‌కి మరమ్మతులు చేయించి అదే గ్రామంలో ప్రాథమిక పాఠశాల పెచ్చులు రాలుతూ బిల్డింగ్ పూర్తిగా దెబ్బతిన్నది విద్యార్థులకు ఉపయోగపడే విధంగా సచివాలయం పాత బిల్డింగును ప్రాథమిక పాఠశాలకు అయినా వినియోగించినట్లయితే ఉపయోగపడని బిల్డింగు అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# బళ్లారిలో భక్తిశ్రద్ధలతో రంజాన్ ఆచరణ
## - ఈద్గా మైదానంలో ముస్లీం సోదరుల సామూహిక ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎంపీలు

బళ్లారి, మార్చి31, ప్రభాతవార్త; ముస్లీం సోదరుల పవిత్రమైన పండగ రంజాన్ ఈద్-ఉల్-ఫితర్ పండగను నగరంలో ముస్లీం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా ఆచరించారు. ఉదయం నుంచే స్థానిక ఏపీఎంసీ మార్కెట్ సమీపంలో గల ఈద్గా మైదానానికి ముస్లీం సోదరులు వేల సంఖ్యలో పెద్దలు, ధర్మ గురువులు, యువకులు నూతన వస్త్రాలు ధరించి సామూహిక ప్రార్థనలు చేశారు. వృద్ధులతో మొదలుకొని చిన్నపిల్లలు కూడా ప్రార్థనల్లో పాల్గొని మతపెద్దల ప్రవచనాలు, శ్రద్ధగా ఆలకించారు. సామరస్యానికి సంకేతంగా ఉన్న ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ పండగ విశిష్టతను, పండగ సందేశాన్ని, ధాన ధర్మాల ప్రాధాన్యత గురించి ధర్మ గురువులు బోధించారు. సమాజంలో అన్ని మతాలు, ధర్మాలకు చెందిన ప్రజలతో సోదరులుగా మెలగాలని పిలుపునిచ్చారు. సామూహిక ప్రార్థనలు ముగిశాక ముస్లీం సోదరులు పరస్పరం ఆలింగనం చేసుకుని సోదరభావం ఉట్టిపడేలా పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సంప్రదాయం ప్రకారం సామూహిక ప్రార్థనల అనంతరం తమ ఆదాయంలో ఒకింత భాగం బియ్యం, రేషన్ సరుకులు, పళ్లు, నాణ్యాలు దానం చేయడం ద్వారా అల్లా కృపకు పాత్రులయ్యారు. అటు ఇళ్లల్లో ముస్లీం మహిళలు నూతన వస్త్రాలు ధరించి బంధు వర్గంలోని ఆప్తులను కలిసి సేమియా పాయసం పంచుకోవడంతో పండగ సంబరాన్ని జరుపుకోవడం కనిపించింది. సామూహిక ప్రార్థనలో పాల్గొన్న బళ్లారి సిటీ ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి మాట్లాడుతూ ముస్లీం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఆచరించే పండగ రంజాన్ అని, ఈ పండగ సందర్భంగా నెల రోజులపాటు కఠినంగా ఉపవాసం ఆచరించడం ద్వారా పండగను ఆచరణ చేస్తారని చెప్పారు. శాంతి, సౌహార్ద్రతకు ప్రతీకగా ఉన్న రంజాన్ పవిత్రతకు సంకేతమని, ఆత్మ పరిశుద్ధతకు తత్వం చాటి చెప్పడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంలో బళ్లారి ఎంపీ తుకారాం, రాజ్యసభ సభ్యుడు డా.సయ్యద్‌నాసీర్‌హుసేన్, మేయర్ ముల్లంగి నందీష్, డీసీసీ మాజీ అధ్యక్షుడు రఫిక్, కాంగ్రెస్ నాయకుడు డి.ఆయాజ్‌అహ్మద్, వక్ఫ్ బోర్డు అధ్యక్షుడు హుమయూన్‌ఖాన్, ఉపాధ్యక్షుడు కణేకల్ మాబుసాబ్, సైపుల్లా, నూర్‌బాషా, రిజ్వాన్ ఉమర్ తదితర అనేక మంది ముస్లీం ప్రముఖులు పాల్గొన్నారు.


ముస్లీం సోదరులకు రంజన్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి, ఎంపీలు ఇ.తుకారాం, డా.సయ్యద్‌నాసీర్‌హుసేన్

# రాఘవ కళా మందిరంలో పంచాంగ శ్రవణం


రాఘవ కళా మందిరంలో పంచాంగ పఠనం చేస్తున్న డా.ఎ.మహేష్ శర్మ

బళ్లారి, మార్చి31, ప్రభాతవార్త; విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండగ శుభ సందర్భంలో స్థానిక రాఘవ కళా మందిరంలో పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పంచాంగకర్త స్థానిక నాగలకేరి నివాసి డా.ఎ.మహేష్ శర్మ రాఘవ కళా మందిరం సంస్థ గౌరవాధ్యక్షుడు కె.చెన్నప్ప, అధ్యక్షుడు కె.కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు హెచ్.విష్ణువర్ధన్‌రెడ్డి, ఎం.రామాంజనేయులు తదితర పదాధికారులు తొలుత శ్రీరాముడి చిత్రపటానికి పూజ చేసి నూతన సం వత్సరపు ఉగాది పంచాంగ పఠనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సంవ త్సరం రాశి ఫలాల గురించి, వాటి ఫలితం గురించి వర్షాలు, రైతుల పంట లు, రాజకీయాల భవిష్యత్ కార్యాచరణ గురించి ఎ.మహేష్‌శర్మ పంచాంగ పఠనంలో వివరించారు. ఎన్.బసవరాజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# భద్రా జలాశయం నుంచి తుంగభద్రకు నేటి నుంచి నీరు విడుదల

బళ్లారి, మార్చి31, ప్రభాతవార్త; బళ్లారి, విజయనగర, కొప్పళ, హావేరీ, గదగ్ జిల్లాల తాగునీటి యోజనలకు, పంటల రక్షణకు భద్రా జలాశయం నుంచి తుంగభద్ర నదికి మంగళవారం నుంచి అధికారులు నీరు విడుదల చేస్తారు. ప్రతిరోజూ 8 వేల క్యూసెక్కుల ప్రకారం ఏప్రిల్ 1న సాయంత్రం 6 గంటల నుంచి మూడు రోజుల వరకు భద్రా జలాశయం నుంచి నీరు వదలడం జరుగుతుంది. కావున నది తీర ప్రాంతంలో సార్వజనికులు సంచరించకూడదని, పశువులను నది వద్దకు తీసుకెళ్లకుండా నియంత్రించేలా సంబంధిత నీటి పారుదలశాఖ అధికారులకు, గ్రామ పంచాయతీ కార్యాలయాలకు హెచ్చరికలు జారీ చేశారు. నదికి నీరు వదిలిన సందర్భంలో విద్యుత్, డీజిల్ పంప్‌సెట్లు బిగించి ట్యాంకర్ల ద్వారా అక్రమంగా నదిలోని నీటిని తోడుకోవడం, తీసుకెళ్లడం నిషేధం విధించినట్లు, నదీతీర ప్రాంతంలో నివాసముండేవారు. సురక్షిత స్థలాలకు చేరుకోవాలని భద్రా డ్యాం నీరావరి సలహా సమితి కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు.


శివమొగ్గ జిల్లాలోని భద్రా జలాశయం (ఫైల్ ఫోటో)

# ఏప్రిల్ 1 నుంచి ఉపాధి హామీ కూలీ డబ్బు రూ.370
## - జెడ్పీ సీఈఓ మహమ్మద్ హారీస్ సుమైర్

బళ్లారి, మార్చి31, ప్రభాతవార్త; మహాత్మా గాంధీ జాతీయ హామీ పథకం (నరేగా) కింద కూలీ కార్మికులకు చెల్లించే కూలీ ధరలు ఏప్రిల్ 1వ తేదీ నుంచి రూ.370కి పెంచుతున్నట్లు, రానున్న వేసవి కాలంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులు చేపట్టడం జరుగుతుందని, కార్మికులు వలసలు వెళ్లకుండా ఉన్నచోటే ఉపాధి కల్పించే దిశలో జిల్లా పంచాయతీ చర్యలు తీసుకుం టున్నదని జెడ్పీ సీఈఓ మహమ్మద్ హారీస్ సుమైర్ తెలిపారు. జెడ్పీ సభా భవనంలో పత్రికా గోష్టిలో మాట్లాడిన ఆయన నరేగా యోజన కింద ప్రస్తుతం కూలీలకు రూ.349 చెల్లించడం జరుగుతున్నది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో కూలీ ధరలు రూ.370గా నిర్ణయించినట్లు చెప్పారు. ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఫారం-6 ఫారాన్ని అందజేసి కూలీలుగా పేర్లు నమోదు చేసుకుని ఉపాధి పొందవచ్చునన్నారు. సంవత్సరానికి నూరు రోజుల పనిదినాల్లో కూలీలు పాల్గొనేవిధంగా అవకాశం ఉంటుందన్నారు. నరేగా పదవీ విరమణ పథకం కింద దివ్యాంగులు, సీనియర్ సిటీజన్‌లకు నిర్ణీత రోజువారి వేతనం పొందేందుకు అవసరమైన పని మొత్తంలో 50 శాతం తగ్గింపు సౌకర్యం కల్పించామన్నారు. 60 శాతం కంటే ఎక్కువ మహిళా శ్రామికశక్తి ఉన్న ప్రాజెక్టుల్లో మహిళలు చేయాల్సిన పని మొత్తానికి 10 శాతం తగ్గించడం జరుగుతుంది. ఆరు నెలల వరకు పనిచేసే గర్భిణీ కూలీ మహిళలకు బిడ్డ పుట్టేవరకు చేయాల్సిన పని మొత్తంలో 50 శాతం తగ్గింపు, పాలిచ్చే తల్లులకు బిడ్డ పుట్టిన తేదీ నుంచి ఆరు నెలల వరకు చేయాల్సిన పని మొత్తంలో 50 శాతం తగ్గింపు ఇవ్వబడుతుందన్నారు. ఆరోగ్యశాఖ జారీ చేసిన తల్లి కార్డు ద్వారా రాయితీ పొందవచ్చునని తెలిపారు. ఇందుకు అర్జీతో పాటు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, బ్యాంకు ఖాతా జిరాక్స్ ప్రతులు జతపరిచి సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయంలో అందజేయాలని జెడ్పీ సీఈఓ మహమ్మద్ హారీస్ సుమైర్ చెప్పారు.


జెడ్పీ సీఈఓ మహమ్మద్ హారీస్ సుమైర్

# శివఅంజన్ దేవాలయ వార్షికోత్సవ సంబరాలకు తరలిరండి

**- ఆలయ ధర్మకర్త డాక్టర్ సునీతశంకర్‌లాల్‌నాయక్ పిలుపు**



ఆలయం ఫైల్‌ఫోటో

గోరంట్ల మార్చి 31 ప్రభాత వార్త

గోరంట్ల మండలం కరావులపల్లి తండా వద్ద వున్న శివఅంజన్ దేవాలయం వార్షికోత్సవ సంబరాలకు తరలిరావాలని ఆలయ ధర్మకర్త డాక్టర్ సునీతశంకర్‌లాల్‌నాయక్ పిలుపు నిచ్చారు. ఈ నెల 6వతేదీ ఆదివారం మధ్యాహ్నం 1 నుండి సాయంత్రం 4 గంటల వరకు దేవాలయ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించ నున్నారు. ఈ ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కమిటీ సభ్యులు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర బిసి సంక్షేమం, చేనేత జౌళీశాఖామంత్రి సవితమ్మ హాజరుకానున్నారు. విశిష్ట అతిథిగా మహారాష్ట్ర క్యాబినెట్ మినిస్టర్ సంజయ్ దూల్చంద్‌రాథోడ్ హాజరుకానున్నారు. వారితో పాటు ప్రత్యేక అతిథులుగా ట్రిబునల్ వైస్ ప్రెసిడెంట్ గుజరాత్ బిఆర్ఆర్ కుమార్, డిస్టిక్ జడ్జి తిరుపతి, టి.రామచంద్రుడు, జాయింట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ బెంగళూరు బి.రమేష్, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ ఇన్‌కంట్యాక్స్ గుజరాత్ వి.బి.విస్లావత్, జాయింట్ కమీషనర్ తెలంగాణ నారాయణనాయక్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి, కర్ణాటక మాజీ మంత్రి పరమేష్‌నాయక్‌లు హాజరుకానున్నారు ఇందులో భాగంగా శివఅంజన్ దేవాలయం వద్ద ప్రతి సంవత్సరం డాక్టర్ సునీతశంకర్‌లాల్‌నాయక్ ఆధ్వర్యంలో ఎడ్ల బండ్ల పోటీలు నిర్వహిస్తున్నారు. అలాగే ఈ సంవత్సరం కూడా పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ ఎడ్లబండ్ల పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి లక్ష రూపాయలు, రెండవ బహుమతి 70 వేల రూపాయలు, మూడవ బహుమతి 50 వేల రూపాయలు, నాల్గవ బహుమతి 40 వేల రూపాయలు అందచేయనున్నారు. గెలుపొందిన విజేతలకు మంత్రుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుంది ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఎడ్లబండ్ల పోటీల్లో పాల్గొనదలచిన వారు ఒక్కొక్క బండికి 2 వేల రూపాయల రుసుము చెల్లించాల్సి వుంటుందన్నారు. ఆసక్తిగల రైతులు 9000895664, 9912187783కు సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని కమిటీ సభ్యులు తెలియచేశారు.

# ఉగాది సందర్భంగా క్రికెట్ టోర్నీ



క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభ దృశ్యం

**అమరాపురం మార్చి 31 ప్రభాతవార్త**

మండల పరిధిలోని దేవగానపల్లి గ్రామం నందు ఉగాది పండుగ సందర్భంగా రెండు రోజుల క్రికెట్ ప్రీమియర్ లీగ్ 3 టోర్నమెంట్ను సోమవారం ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి, మండల డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంత్ లు ప్రారంభించారు. ప్రతి ఏడాది పండుగ సందర్భంగా బెంగుళూరులో వున్న దేవగానపల్లికి చెందిన యువకులు మరియు సీనియర్ ఆటగాళ్ళు 90మంది తో 6 టీమ్ లుగా ఏర్పడి 2రోజుల పాటు క్రికెట్ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్ లు తెలిపారు. ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి, డీలర్ల సంఘం అధ్యక్షుడు హనుమంతులు ప్రారంభించి అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలోని యువకులు ఉపాధి నిమిత్తం వివిధ ప్రాంతాలకు వెళ్లి ఉగాది పండుగకు వచ్చి అందరూ ఐక్యమత్యంతో కలసిగట్టుగా క్రీడ స్ఫూర్తితో క్రికెట్ ఆట పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడా పోటీలే కాకుండా భవిష్యత్తులో వివిధ సేవా కార్యక్రమాలకు కూడా నాంది పలకాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు రమేష్ ,విశ్వనాథ్, హరీష్, రఘు భోజ ,టైలర్ రామాంజి, రఘు, శంకర్ గౌడ్ ,పుట్టేగౌడ, కానప్ప, లిఖిత్ కుమార్ ,భోజప్ప తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా రంజాన్ వేడుకలు



ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు దృశ్యం

**అమరాపురం మార్చి 31 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన అమరాపురం నందు రంజాన్ పండుగ సందర్భంగా సోమవారం ముస్లిం సోదరులు ఘనంగా ఈద్గా మైదానం నందు ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. అమరాపురం నందు ఉన్న రెండు మసీదుల నుండి కూడా ముస్లిం సోదరులు ర్యాలీగా ఈద్గా మైదానం వరకు వెళ్లి ముస్లిం మత పెద్దలు మరియు ముతవల్లిల సమక్షంలో ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏఎస్ఐ రామాంజనేయులు, కానిస్టేబుల్ శివకుమార్ రమేష్‌లు బందోబస్తు నిర్వహించారు.

# వైభవంగా సుంకులమ్మ రథోత్సవం

**-కొనసాగిన ప్రత్యేక పూజలు, పెద్దఎత్తున హాజరైన భక్తులు**



పొట్టిపాడులో జరుగుతున్న సుంకులమ్మ అమ్మవారి రథోత్సవం

**ఉరవకొండ, మార్చి 31 ప్రభాతవార్త**

వజ్రకరూరు మండలం పొట్టిపాడు గ్రామంలో వెలసిన సంకులమ్మ దేవత రథోత్సవం స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సరం చైత్ర శుద్ధ విదియ సోమవారం సాయంత్రం వైభవంగా జరిగింది. ఉదయం గణపతి పూజ, అమ్మవారి మూలవిరాట్‌కు శ్రీసూక్తముచే పంచామృత అభిషేకం, కలశస్థాపన, రథ హోమం, పూర్ణాహుతి, మధ్యాన్నం 12 గంటలకు మడుగుతేరు నిర్వహించారు. సాయంత్రం వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించిన రథంలో సుంకులమ్మ అమ్మవారి ఉత్సవమూర్తిని కొలువుదీర్చి రథాంగ పూజలు నిర్వహించిన అనంతరం మేళతాళాల నడుమ రథోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి అంగదాల క్రిష్టయ్య, అర్చకులు కె.మనోహర్, గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# బెస్తరపల్లి పరిమళ జికె కృష్ణమూర్తి అన్నదాన కార్యక్రమంకు భారీ స్పందన




అన్నదానం చేస్తున్న దృశ్యం.

**కళ్యాణదుర్గం టౌన్, మార్చి 31 ప్రభాతవార్త:**

పట్టణంలోని అక్కమ్మగార్ల జాతరను పురస్కరించుకొని బెస్తరపల్లి జీకే కృష్ణమూర్తి పరిమళ దంపతులు ఆధ్వర్యంలో భక్తుల కోసం విశేషంగా చేపట్టిన అన్నదాన కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని శెట్టూరు మండలం జెడ్పిటీసీ అయ్యగార్లపల్లి మంజునాథ్, సర్పంచ్ భారతి దంపతులు అధికారికంగా ప్రారంభించారు. వీరితో పాటు అక్కమ్మ ఆలయ మాజీ ఛైర్మెన్ కిరిటి యాదవ్, శెట్టూరు మండల మాజీ వైసిపి కన్వీనర్ శివన్నయాదవ్, కంబాలపల్లి శ్రీనివాసరెడ్డి, మంజునాథరెడ్డి, కంబదూరు బాబురెడ్డి, సుదర్శన్‌రెడ్డి, కిరిటి, బిక్కి హరి, శ్రీకాంత్‌రెడ్డి, రామాంజి, విజయకుమార్, కొత్తూరు వీరేష్‌యాదవ్‌లు హాజరై భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వితరణ చేశారు.

**భక్తుల కోసం విశేష ఏర్పాట్లు.....**

జాతర సందర్భంగా ఆలయ ప్రాంగణంలో వేలాదిగా భక్తులు తరలివచ్చారు. ఈ నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బంఉలు కలగకుండా అన్నదాన కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తుల కోసం స్వచ్ఛమైన భోజన ఏర్పాట్లు, తాగునీరు, విరామం కోసం ప్రత్యేకంగా ఏర్పాటైన షెడ్లు, వైద్య సహాయం కోసం ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేశారు. జనసందోహం మధ్య వేడుకగా అన్నదానం.....

భక్తుల రద్దీ ఎక్కువగా ఉండడంతో అన్నదానం వేడుకగా మారింది. భక్తులు సంతోషంగా ప్రసాదాన్ని స్వీకరించడంతో పాటు నిర్వాహకులను అబినందించారు. జీకే కృష్ణమూర్తి పరిమళ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం పట్ల ప్రజా ప్రతినిధులు, నాయకులు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

**సేవా కార్యక్రమాలపై నాయకుల ప్రశంసలు....**

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భక్తుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఏడాది ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. భక్తులకు అన్నదానం చేసే కార్యక్రమం పుణ్యఫలితాన్ని అందిస్తుందని, దీని వల్ల సమాజంలో సహకర భావన పెంపొందుతుందని అన్నారు.

**జనసమూహానికి కనువిందైన జాతర....**

అక్కమ్మగార్ల జాతర సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో కళకళలాడాయి. భక్తుల కోలాహలంతో పరిసరాలు మారుమోగాయి. భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని ఆలయ దర్శనం చేసుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో భోజనం చేసి తృప్తి చెందారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన భక్తులు పాల్గొన్నారు. ఈ భక్తి కార్యక్రమం వియవంతంగా నిర్వహించి నందుకు నిర్వాహకులకు భక్తుల నుండి ప్రజా ప్రతినిధుల నుంచి అబినందనలు వెల్లువెత్తాయి.

# తెలుగుదనం ఉట్టిపడిన ఉగాది సంబరాలు..!

**-'ఆయుర్' ఆధ్వర్యంలో సాంప్రదాయ దుస్తులతో ప్రభాత ర్యాలీ**
**-తెలుగుతల్లి విగ్రహానికి క్షీరాభిషేకం, పూజల నిర్వహణ**
**-భక్తిశ్రద్ధలతో పంచాంగ శ్రవణం, ఉగాది పురస్కారాల ప్రధానం**
**-హాజరైన ఉత్తరాధికారి కరిబసవరాజేంద్రస్వామి, రూరల్ సీఐ చిన్నగౌస్**



సాంప్రదాయ దుస్తుల్లో ప్రభాత ర్యాలీలో పాల్గొన్నవారి దృశ్యం

**ఉరవకొండ, మార్చి 31 ప్రభాతవార్త**

విశ్వావసునామ సంవత్సరం ఉగాది పండుగ వేడుకలు ఆదివారం ఉరవకొండ పట్టణంలో తెలుగుదనం ఉట్టిపడేలా వైభవంగా జరిగాయి. భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడటానికిగాను నడం బిగించిన ఆయుర్ (ఆధ్యాతిక యోగ ధార్మిక సేవా సంస్థల సమాఖ్య) ఆధ్వర్యంలో ఉదయం స్థానిక 10వ వార్డులోని భక్త మార్కెండేయస్వామి ఆలయంవద్ద నుండి సాంప్రదాయ దుస్తులు మగవారు పంచెకట్టుతో, ఆడవారు చీరలు, యువతులు, చిన్నారులు లంగా ఓనీలోనూ క్లాక్‌టవర్ కూడలి వరకు సన్నాయి, మంగళ వాయిద్యాల నడుమ ప్రభాత ర్యాలీ నిర్వహించారు. అనంతరం తెలుగుతల్లి విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించి పూజలు చేసి 'మా తెలుగుతల్లికి మల్లెపూ దండ' గేయాన్ని ఆలపించి ఉగాది పచ్చడి సేవించారు. అక్కడి నుండి గవిమఠం సంస్థానం చేరుకొని అక్కడ కరణం శ్రీనివాసరావు పంచాంగ శ్రవణం అనంతరం ఉగాది పండుగ విశిష్టతను తెలియజేసే కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం జరిగిన ఉగాది పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమానికి గవిమఠ సంస్థానం ఉత్తరాధికారి జగద్గురు డాక్టరు కరిబసవరాజేంద్రస్వామి, రూరల్ సీఐ సయ్యద్ చిన్నగౌస్ ముఖ్య అతిథులుగా హాజరుగా జరుగగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన వారికి పురస్కారాలు అందించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో కనుమరుగవుతున్న తెలుగు సంప్రదాయాలను విస్తృతంగా ప్రచారం చేయాలన్న తలంపుతో ఆయుర్ సంస్థ మంచి కార్యక్రమాన్ని చేపట్టిందని కొనియాడారు. షడ్రుచుల సమ్మిళితమైన ఉగాది పచ్చడి తినడం ద్వారా వాతావరణ మార్పులతో వచ్చే రోగాల బారిన పడకుండా తమనుతాము రక్షించుకోవచ్చునని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయుర్ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి తాటికొండ వెంకట్, ఉపాధ్యక్షులు నాగమల్లి ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఉగాది పురస్కారాలు అందుకున్న సేవాతత్పరులు వీరే:**

సమాజానికి విశిష్టమైన సేవలందిస్తున్న వివిధ సంస్థల నిర్వాహకులతోపాటు వ్యక్తిగతంగా సేవలందిస్తున్న వారిని ఆయుర్ సంస్థ ఉగాది పురస్కారాలు అందించి సత్కరించింది. ఆయుర్ ప్రధాన కార్యదర్శి తాటికొండ వెంకట్, ఉపాధ్యక్షులు నాగమల్లి ఓబులేష్‌తోపాటు లయన్స్‌క్లబ్ అధ్యక్షులు ఎం.సి.జయకృష్ణ, అమ్మ తొలిదైవం సంస్థ వ్యవస్థాపకులు పాటిల్ రాజశేఖర్, గీతా ప్రచార సమితి అధ్యక్షులు దివాకర్, ఆపద్బాంధవ ట్రస్టు అధ్యక్షులు వేల్పుల మురళీ, సప్తగిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి మల్లికార్జున, అచ్యుతాశ్రమం అధ్యక్షులు వెంకటేశ్వర్లు, జైకిసాన్ ఫౌండేషన్ తరపున ఆదర్శ రైతు దంపతులు, నిస్వార్థ తరపున పాలేటి కేశన్న, సత్యసాయి ధ్యాన మండలి తరపున సునీత, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ తరపున వినోద్, విఠల్ రుక్మిణీ విజయ వృద్ధ అనాధాశ్రమం తరపున రాంబాబు పురస్కారాలు అందుకున్నారు. వీరితోపాటు వ్యక్తిగతంగా సేవలందిస్తున్న పి.జి.ఎస్.ఖాజా, సీనియర్ ఎలక్ట్రీషియన్ గోపాల్, వైకుంఠ రదజం డ్రైవర్ చంద్ర, తెలుగు కవి గొరువు గంగాధర్‌లు పురస్కారాలు అందుకున్న వారిలో ఉన్నారు.

# భక్తశ్రద్ధలతో పూర్ణానందస్వామి ఆరాధన పూజలు

**-కొనసాగిన శ్రీసూక్త అభిషేకం, పారాయణం**



ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

**ఉరవకొండ, మార్చి 31 ప్రభాతవార్త**

పట్టణంలోని రేణిమాకులపల్లి రోడ్డులోగల భువనేశ్వరి ఆలయంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం చైత్ర శుద్ధ విదియ సోమవారం పూర్ణానందస్వామివారి ఆరాధన కార్యక్రమం భక్తి శ్రద్ధలతో జరిగింది. ఉదయం స్వామివారి విగ్రహానికి విశేష శ్రీసూక్త అభిషేకం, పారాయణాలు కొనసాగాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన వందలాది మంది భక్తులు స్వామివారికి దర్శించుకొని పూజలు నిర్వహించగా ఆలయ కమిటీ తీర్థప్రసాదాలు అందించింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మెన్ గవ్వల సోమశేఖర్, కమిటీ సభ్యులు రమేష్, బసవరాజు, వేణు, దాస నాగభూషణ్, దాస రాఘవేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల త్రాగునీటి కోసం బోరు వేయించిన సర్పంచ్



నీరు లభ్యం కావడంతో బోరును పరిశీలిస్తున్న సర్పంచ్

**కంబదూరు, మార్చి 31, ప్రభాతవార్త**

కంబదూరు మండల పరిధిలోని కురాకులపల్లి గ్రామంలో ప్రజావసరాల దృష్ట్యా,నిత్యకృత్యంగా వినియోగిస్తున్న నీటికోసం, వేసవికాలంలో ఆ గ్రామ ప్రజలు పడుతున్న అవస్థలను గుర్తించిన ఆ గ్రామ సర్పంచి చంద్రశేఖర్ యాదవ్ పంచాయతీ నిధులను వెచ్చించి బోరు వేయించారు. పుష్కలంగా నీరు లభ్యం కావడంతో ఆ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, సర్పంచి చంద్రశేఖర్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు



రంజాన్ పండుగ జరుపుకుంటున్న దృశ్యం

**బ్రహ్మసముద్రం, మార్చ్ 31, ప్రభాతవార్త**

బ్రహ్మ సముద్రం మండల పరిధిలో బైరసముద్రం.బుడిమేపల్లి. గుండిగానపల్లి. ఎరడికేర . బ్రహ్మ సముద్రము తదితర గ్రామాల యందు ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో రంజాన్ పర్వదినాన్ని జరుపుకున్నారు నెలరోజులుగా కఠోర ఉపవాస దీక్షలు నిర్వహించి సోమవారం ఈద్గా మైదానంలో ప్రార్థనలు జరిపి ఉపవాస దీక్షలు విరమించారు. బ్రహ్మ సముద్రము ఎస్ ఐ నరేంద్ర కుమార్ పండుగ రోజున ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు నిర్వ హించారు.

# నేటి నుండి ఇంటర్ ద్వితీయ సంవత్సరం తరగతులు

**-ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.మమత**



ప్రిన్సిపాల్ ఎన్.మమత

**ఉరవకొండ, మార్చి 31 ప్రభాతవార్త**

2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యారు ్థలకు ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు ఏప్రిల్ 1వ తేదీ (నేటి నుండి) నుండి తరగతులు ప్రారంభం అవుతాయని ఉరవకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.మమత తెలిపారు. సోమవారం ప్రిన్సిపాల్ స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం నుండి ఇంటర్‌లో అనేక మార్పులు రాబోవుతున్నాయని ముఖ్యంగా ఎంబీపీసీ గ్రూపు సిలబస్, ప్రశ్నాపత్రాల్లో మార్పులు జరిగాయన్నారు. మోదటి సంవత్సరం ఇంటర్ అడ్మిషన్లు 7వ తేదీ నుండి ప్రారంభమవుతాయని అన్నారు. 10వ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు నేరుగా తరగతులకు హాజరుకావచ్చని ఏప్రిల్ 23వ తేదీ వరకు తరగతులు నిర్వహిస్తామని తరువాత జూన్ 1 వరకు వేసవి సెలవులు ఉంటాయన్నారు. విద్యార్థులు ఏప్రిల్ 23 వరకు తరగతులకు హాజరుకావాలని వారికి మధ్యాన్న భోజన పథకం ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ప్రతి విద్యార్థికి ఒక నోట్సు, సైన్సు, వొకేషనల్ విద్యార్థులకు రికార్డులు కూడా బయోమెట్రిక్ విధానంలో అందిస్తామని ప్రిన్సిపాల్ ఎన్.మమత వివరించారు.

# హక్కులన్నమాదిగకు జాతీయ ఉత్తమ సేవా అవార్డు

**కళ్యాణదుర్గం, మార్చి 31 ప్రభాతవార్త**

ఎస్సీ వర్గీకరణ కోసం ఏర్పడిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిలో కీలక పాత్ర పోషించి గ్రామీణ ప్రాంతాలలో మాదిగలను బడుగు బలహీన వర్గాలను చైతన్యపరిచిన కాపర్లపల్లి హక్కులప్ప మాదిగకు విజయవాడలోని కళాక్షేత్రంలో ఉగాది అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో జాతీయ ఉత్తమ సేవారత్న అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో సామాన్య ప్రజలు ఎదుర్కొంటు సమస్యలపై పోరాటాలు చేయడమే కాకుండా, కె ఎస్ బాబు ఆధ్వర్యంలోని రాష్ట్ర నాయకులు ప్రకాష్ మాదిగ నాయకత్వంలోని రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధిగా సేవలను విస్తరించారని అన్నారు. అంతేకాకుండా ఇటీవల డే స్ప్రింగ్ యూనివర్సిటీకి డాక్టరేట్ ప్రధానం చేశారు. హక్కుల పోమాదిగ అవార్డులు అందుకోవడం పట్ల కళ్యాణదుర్గం ఎమ్మార్పీఎస్ కేవస్ మాదిగ వర్గ నియోజకవర్గ అధ్యక్షులు లక్ష్మణమూర్తి మాదిగ అభినందనలు తెలిపారు.

# నేడు మండలానికి కలెక్టర్ రాక

**గుమ్మఘట్ట మార్చి 31 ప్రభాతవార్త**

మంగళవారం అనగా నేడు ఉదయం 8:00లకు గుమ్మగట్ట మండలం తాళ్లకేర గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమనికి రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు మరియు జిల్లా కలెక్టర్ శ్రీ వినోద్ కుమార్ పాల్గొంటున్నారు కావున మండల నాయకులు తాజా మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు, అనుబంధ కమిటీ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనాలని మండల కన్వీనర్ గిరి మల్లప్ప పేర్కొన్నారు.

# అక్కమ్మ జాతరకి అన్నదాన కార్యక్రమం

**కళ్యాణదుర్గం రూరల్, మార్చి 31, ప్రభాతవార్త**

పట్టణంలోని అక్కమ్మగార్ల భక్తులతో కిక్కిరిసి పోయిన బెస్తరపల్లి జీకే కృష్ణమూర్తి పరిమళ దంపతుల సోమవారం రోజున అన్నదాన కేంద్రం, రుచికరమైన వంటలతో భక్తులతో ప్రశంసలు అందుకుఅంటున్న బడుగు బలహీన వర్గాల నేత, స్థానికుడు బెస్తరపల్లి జీకే కృష్ణమూర్తి పరిమళ దంపతుల అన్నదానంతో పాటు అన్నమయ్య లొడ్డు ఫుల్ క్రేజీ గా మారింది మన ప్రాంతవాసి పెడుతున్న అన్నదానంలో భోజనం చేసాక సొంత ఇంట్లో తిన్నమన్న తృప్తి కలుగుతోందంటున్న అక్కమ్మ భక్తులు.శ్రీ అక్కమ్మగార్ల భక్తుల జీకే కృష్ణమూర్తి పరిమళ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ఎల్.ఎం. మోహన్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ఎల్. ఎం. మోహన్ రెడ్డి హాజరై భక్తులకు వడ్డించారు. వీరితో పాటు కంబదూరు మండలం వైసీపీ సీనియర్ నాయకులు శెట్టూరు మండలం జడ్పీటీసీ అయ్యగార్లపల్లి మంజునాథ్, కంబదూరు మండలం సీనియర్ నాయకులు బాబు రెడ్డి, బోరంపల్లి సర్పంచ్ సోము శేఖర్,బ్రహ్మసముద్రం మండలం నాగిరెడ్డి పల్లి రామాంజినేయులు,శెట్టూరు మాజీ కన్వీనర్ శివన్న యాదవ్, శెట్టూరు హరినాథ్ రెడ్డి, కుందుర్పి మండలం సుదర్శన్ రెడ్డి, కంబాల పల్లి శ్రీనివాస్ రెడ్డి, గోళ్ళ తిప్పేస్వామి, ముద్దినాయనపల్లి ఎర్రిస్వామి తదితరులు ఉన్నారు.

# భక్తిశ్రద్ధలతో రంజాన్ పర్వదిన వేడుకలు

**-ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లీంలు**
**-అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసుల బందోబస్తు**



ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లీంలు

**ఉరవకొండ, మార్చి 31 ప్రభాతవార్త**

నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో సోమవారం రంజాన్ పర్వదిన వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారికి పక్కనగల ఈద్గా మైదానంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలకు వేల సంఖ్యలో ముస్లీంలు పాల్గొన్నారు. మతపెద్ద ఖతిబ్‌సాబ్, ప్రభుత్వ ఖాజీ యూనుస్ రంజాన్ విశిష్టతను తెలియజేశారు. రంజాన్ మాసంలో పేదలకు ధానధర్మాలు చేస్తే పుణ్యం లభిస్తుందన్నారు. ఖురాన్ చదవడం ద్వారా అల్లా సందేశాన్ని తెలుసుకోవచ్చ న్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, డీసీసీ అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ యువనేతలు వై.ప్రణయ్ రెడ్డి, వై.భీమరెడ్డి వేరు వేరుగా పంపిన సందేశాలను, రంజాన్ శుభాకాంక్షలను ఖాజీ ముస్లీంలకు తెలియజేశారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లీంలు ఒకరి నొకరు ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. కాగా ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని పీజీఎస్ మహమ్మద్ గౌస్ ఈద్గా మైదానంవద్ద మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేసి అందరికీ మజ్జిగను పంపిణీ చేశారు. మేజర్ గ్రామ పంచాయతీ సిబ్బంది వాహనాల పార్కింగ్ తదితర ఏర్పాట్లను నిర్వహిం చారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

**అంబేద్కర్ ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో**

# మహనీయుల జయంతి వేడుకలు

**-గాంధీ హరిజన హాస్టల్‌లో నిర్వహించిన సమావేశంలో నిర్ణయం**



చేతులెత్తి ఐకమత్యాన్ని చాటుతున్న ఎస్సీ, ఎస్టీ, విద్యార్థి, ఉద్యోగ, ప్రజా సంఘాల నాయకులు

**ఉరవకొండ, మార్చి 31 ప్రభాతవార్త**

ఏప్రిల్ నెలలో జరిగే మహనీయుల జయంతి వేడుకలను అంబేద్కర్ ఎస్సీ, ఎస్టీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. పట్టణంలోని గాంధీ హరిజన హాస్టల్‌లో సోమవారం ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ, విద్యార్థి, ప్రజా సంఘాల సమావేశం సీనియర్ నాయకులు మీనుగ గోపాల్, పాల్తూరు ఆనందరాజ్ అధ్యక్షత జరుగగా జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పాటయ్యారు. ఏప్రిల్ 5 దివంగత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్, 9న ఆర్డీటీ వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెరర్, 11 సామాజికవేత్త మహాత్మా జ్యోతిరావు పూలే, 14న రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని తీర్మాణం చేశారు. ఈ సందర్భంగా జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్‌గా మధు ప్రసాద్, కో కన్వీనర్‌గా సాకే పురుషోత్తం, కోశాధికారిగా మీనుగ భాస్కర్‌బాబు, కార్యవర్గ సభ్యులుగా బి.సాకే రమేష్, పృధ్వీరాజ్, విశ్రాంత ఉపాధ్యాయులు తంబన్నను ఎన్నుకున్నారు. 2వ తేదీన సాయంత్రం 4 గంటలకు మరోమారు సమావేశం నిర్వహించి పూర్తిస్థాయిలో కార్యవర్గాన్ని ఎన్నుకొని కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మీనుగ భాస్కర్‌బాబు, మల్లికార్జున, మీనుగ గోపాల్, పాల్తూరు ఆనందరాజు, మధుప్రసాద్, రాజశేఖర్, సాకే పురుషోత్తం, సాకే బి.రమేష్, పృధ్వీరాజ్, సోమశేఖర్, గుడిసెల రాజేష్, రాము, రామాంజినేయులు పాల్గొన్నారు.

# అలరించిన నాట్య ప్రదర్శన...!



కూచిపూడి నాట్యం చేస్తున్న నాట్యకళాకారులు

**ధర్మవరం,మార్చి 31,ప్రభాతవార్త**

ఉగాది సందర్భంగా స్థానిక కొత్తపేట వెంకటేశ్వర స్వామి ఆలయంలో లలిత నాట్యకళానికేతన్ నాట్య గురువులు, కళాకారులు ప్రదర్శించిన నాట్యం పలువురిని ఆకట్టుకుంది. నాట్యగురువులు బాబూబాలాజీ, కమలాబబాలాజీ, రామలాలీత్య శిష్యబృందం భరత నాట్యం కూచిపూడి, అన్నమయ్య సంకీర్తనలకు నాట్యం చేసి వెంకటేశ్వరస్వామికి నృ త్యనీరాజనం అందించారు. అనంతరం ఆలయ కమిటిసభ్యులు కళాకారులకు బహుమతులు అందించారు.

# ముస్లిం కుటుంబానికి రంజాన్ తోఫా

**- నగదు పంపిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్...!**



హలీమాకుటుంబానికి రంజాన్ తోఫా, నగదు అందజేస్తున్న జనసేన రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకంమధుసూదన్, అహుడాచైర్మన్ టీసీవరుణ్

**ధర్మవరం,మార్చి 31, ప్రభాతవార్త**

ధర్మవరం మండల పరిధిలోని గొట్లూరు గ్రామానికి చెం దిన హలీమా కుటుంబానికి జనసేన పార్టీ అధ్యక్షుడు, ఉపముఖ్యమం త్రిపవన్కల్యాణ్ ప్రత్యేకంగా పంపించిన రంజాన్ తోఫా, పట్టుచీర, రూ.25వేల నగదు చిలకంమధుసూదన్రెడ్డి, అహుడాచైర్మన్ టీసీవరుణ్ అందజేశారు. అనంతరం హలీమా కుటుంబానికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసి పార్టీ ఎల్లప్పుడు అం డగా ఉంటుందని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మత్యకార విభాగపు రాష్ట్ర ప్రధానకార్యదర్శి బెస్తశ్రీనివాసులు, జనసేనపట్టణ అధ్యక్షుడు అడ్డగిరి శ్యాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు

**అగళి, మార్చి 31 ప్రభాతవార్త**

అగళి మండలంలో ఈద్ ఉల్ పితర్ రంజాన్ వేడుకలను ముస్లిం సోదరులు సోమవారం గనంగా జరుపుకున్నారు. నెలరోజులపాటు ఉపవాస దీక్ష పాటించిన ముస్లింలు చంద్రుని సందు చూడటంతో ఉపవాస దీక్షను వదిలి రంజాన్ పండుగను జరుపుకున్నారు. ప్రతిరోజు, నెలరోజులపాటు ఐదు సార్లు నమాజును ఆచరించారు. మంచినీళ్లను కూడా ముట్టుకోకుండా ఉపవాస దీక్ష చేశారు. సాయంత్రం 7 గంటల అనంతరం మసీదులో ఇఫ్తారు విందును తీసుకున్నారు. నెలరోజులపాటు ఈ విధంగా చేసి సోమవారం వేకువ జామునే స్నానం ఆచరించి కొత్త దుస్తులు ధరించి రామాపురం వద్ద ఉన్న ఈద్గా మైదానానికి వెళ్లి సామూహిక నమాజు చేశారు. అనంతరం విందుబోజనాలు చేసుకుని ఆరగించారు.

06ATP31_06ATP31.qxd 01-04-2025 AM 12:27 Page 1



## ముస్లింల అభివృద్ధికి అండగా ఉంటాం

**- రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే అమిలినేని**

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 31 ప్రభాతవార్త:



ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

ముస్లిం సోదరులకు ఎల్లప్పుడు అండగా ఉంటామని, వారికి అన్ని రకాలుగా అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి ముస్లిం సోదర, సోదరీ మనులకు పవిత్ర రంజాన్ పురస్కరించుకొని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం పట్టణంలోని ఈద్గా మైదానం వద్దకు వెళ్లి ముస్లిం సోదరులతో పాటు ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ ఈద్గా అఅభివృద్ధి కోసం నా సొంత నిధులు రూ.5లక్షలు ఇచ్చానని, అలాగే షాధిమహల్ అభివృద్ధికి కూడా రూ.10లక్షలు సొంత నిధులు ఇచ్చానన్నారు. అంతే కాకుండా ప్రభుత్వం నుంచి కూడా నిధులు తీసుకువచ్చి ఈద్గాలు, మసీదుల అభివృద్ధి చేస్తామని, స్మశాన వాటికలు లేనని చోట సంబంధిత అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు

బెలుగుప్ప, మార్చి 31 ప్రభాతవార్త



ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు

బెలుగుప్ప మండల పరిధిలో ఆవులన్న గ్రామంలో సోమవారం రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముస్లిం సోదరులు నెల రోజులపాటు రంజాన్ ఉప వాస దీక్షలు చేస్తూ ఆదివారం సాయంత్రం నెలవంక కనిపిం చడంతో మరుసటి రోజు రంజాన్ పండుగను జరుపు కున్నారు. అందులో భాగంగా మత పెద్దలు వైస్ సర్పంచు వన్నూరువలి, లాల్‌స్వామి, పెద్దలాల స్వామి, దస్తగిరి, ఖాజా, హుస్సేన లు ప్రార్థనలు చేస్తూ, రంజాన్ మాసంలో ఉప వాస దీక్ష చేసుకున్న ముస్లిం సోదరులకు కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన ఖురాన్ చదివే మత గురువు ఖురాన్‌లో ఉండే విషయాలను బోధించారు. అనంతరం ముస్లింలు ఒకరికొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆసనప్ప పాల్గొన్నారు.

## అమ్మవారి జాతరలో మజ్జిగ పంపిణీ



మంచినీరు, మజ్జిగ పంపిణీ చేస్తున్న మాజీ సైనికులు

కళ్యాణదుర్గం రూరల్ మార్చి 31 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం పట్టణంలో అక్కమ్మ వారి జాతర సందర్భంగా సోమవారం రోజున కళ్యాణదుర్గం నియోజకవర్గ సైనిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంచినీరు, మజ్జిగ పంపిణీ చేశారు. ఎండలు తీవ్రంగా ఉండడంతో మా వంతు ప్రజలకు సహాయం చేసేందుకు దేశం కోసమే కాదు ప్రజాసేవలో కూడా ముందుంటామని మాజీ సైనికులు అయినటువంటి అసోసియేషన్ అధ్యక్షులు ఎస్. అమర్ నాథ్ , జనరల్ సెక్రెటరీ యు. సోమశేఖర్, వైస్ ప్రెసిడెంట్ దత్తయ్య, జాయింట్ సెక్రటరీ నారాయణస్వామి, మీడియా కోఆర్డినేటర్ రామాంజినరెడ్డి మరియు శ్రీనివాసమూర్తి, ముందుకొచ్చి ఈ సేవా కార్యక్రమం లో పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



రంజాన్ వేడుకల్లో తలారి రంగయ్య పాల్గొన్న దృశ్యం

కంబదూరు, మార్చి 31 ప్రభాతవార్త

కంబదూరు మండల కేంద్రంలో సోమవారం రంజాన్ పర్వదిన వేడుకలను ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. పోలీస్ స్టేషన్ సమీపం ఉన్న మసీదులో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు కళ్యాణదుర్గం వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త , మాజీ ఎంపీ తలారి రంగయ్య రంజాన్ వేడుకల్లో పాల్గొని ముస్లిం సంప్రదాయంలో ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రంజాన్ పర్వదినాన అల్లా అందరికీ జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు. మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలన్నారు . అనంతరం మైనార్టీ నాయకులు దాదు స్వగృహం నందు ఏర్పాటుచేసిన రంజన్ విందు భోజన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన వెంట వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## ఘనంగా ఎస్‌విజిఎం ప్రిన్సిపాల్ పదవి విరమణ



ప్రిన్సిపాల్ దంపతులను సన్మానిస్తున్న కళాశాల సిబ్బంది

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 31 ప్రభాతవార్త

పట్టణంలోని ఎస్‌విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ గా విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ డి.జయరామిరెడ్డి పదవి విరమణ కార్యక్రమంను సోమవారం డిగ్రీ కళాశాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యాపరమైన సేవలను కొనియాడారు. 1986నుండి డిగ్రీ కళాశాల అధ్యాపకులుగా కొనసాగుతూ వేలాది మంది విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిన జయరామిరెడ్డి సేవలను కొనియాడారు. ముప్పై సంవత్సరాల పైబడి అధ్యాపకులుగా, ప్రిన్సిపాల్‌గా కళాశాలకు ఆయన చేసిన సేవలు చిరస్మణయమని బోధనలో తనకు తానే సాటిగా, పోటీగా ఉంటూ విద్యాభివృద్ధి లోనే కాకుండా విద్యార్థులను అన్ని రంగాల్లోను రాణించేలా కృషి చేశారని తోటి సిబ్బంది గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది శాలువాలతో, పూలమాలలతో సత్కరించారు. పూర్వ విద్యార్థి మరియు ప్రస్తుత అధ్యాపకుడు డాక్టర్ కోసంకి శ్రీధర్ మాట్లాడుతూ ప్రిన్సిపాల్ జయరామిరెడ్డి తన అధ్యాపక వృత్తిని ఇదే కళాశాలలో 1986లో ప్రారంభించి,మరలా 2020-21లో ప్రిన్సిపాల్ ప్రమోషన్‌తో ఇదే కళాశాలకు వచ్చారన్నారు. ఇదే కళాశాలలో రిటైర్డ్ అవుతున్నాడని, ఇది చాలా ఆరదు అన్నారు, మాజీ ప్రిన్సిపాల్ జనార్ధన్‌రెడ్డి, అనంతరెడ్డి, ఎస్ఎస్‌బిఎన్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ ప్రభాకర్ రాజు, అధ్యాపకులు శైలజ రాణి, శేషయ్య, పిఆర్‌ఓ డాక్టర్ శ్రీధర్, సూర్యనాగిరెడ్డి, జోష్న, కవిత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీహరి ముడి కార్యక్రమం

**48రోజుల దీక్ష విరమించిన స్వాములు...**

రాయదుర్గం, మార్చి 31 ప్రభాతవార్త:



శ్రీహరి ముడి కట్టుకొని విప్రమలై నరసింహస్వామి ఆలయం వద్దకు వెళ్తున్న మాలాదారులు

పట్టణంలోని శ్రీ ప్రసన్న వెంకట రమణ స్వామి దేవాలయం నుండి కాలినడకన విప్రమలై నరసింహ స్వామి ఆలయకు రాయదుర్గం మండ లంలోని మల్లాపురం గ్రామంలో వెలసిన శ్రీ నరసింహస్వామి శ్రీ ముడి కార్యక్రమం సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి గౌరవాధ్యక్షులు శ్రీ రామూర్తిస్వామి ఆధ్వర్యంలో పట్టణం లోని శ్రీ వెంకటరమణస్వామి ఆల యంలో శ్రీ స్వామివారికి సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం, పుష్ప అలంకరణ, నైవేద్యము పూజలు నిర్వహించి మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం గావించారు. అనంతరం దీక్ష చేపట్టిన స్వాములకు శ్రీ రామూర్తిస్వామిజి శ్రీ ముడి తలపై ఉంచారు. శ్రీ వెంకటరమణ స్వామికి ప్రత్యేక పూజలు అనంతరం కాలినడకన తేరుబజారు, బళ్లారి రోడ్డు మీదుగా నరసింహస్వామి ఆలయంకు చేరుకున్నారు. మార్గమధ్యలో వైసిపి నాయకులు మెట్టు విశ్వనాథ్‌రెడ్డి, పొరాళ్ల శివకుమార్ పాల్గొని స్వాములకి స్వాగతం ఫలికారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ జయనాయక్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. స్వాములు శ్రీ ముడిని ఆలయాలో దేవునికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బిఎన్‌టి తిప్పేస్వామి, ఉపాధ్యక్షులు ధర్మన్న, సత్యనారాయణ, జిఎస్. నరసింహులు, వెంకటేశులు, కమలాక్షుడు, గురునాథరెడ్డి, రామిరెడ్డి, నరసింహులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

రాయదుర్గం, మార్చి 31 ప్రభాతవార్త:

పట్టణంలోని ముస్లిం సోదరులు సోమవారం ఘనంగా రంజాన్ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఉదయాన్నే తలంటి స్నానాలు ఆచరించి అందరు కలిసి ప్రధాన రహదారుల్లో అల్లాను స్మరించుకుంటూ పట్టణ సమీపంలోని బళ్లారి రోడ్డు, కణేకల్లు రోడ్డు, బిటిపి రోడ్డు వద్ద ఉన్న ఈద్గాల వద్దకు చేరుకున్నారు. అనంతరం అక్కడ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ముతవల్లీలు చేసిన బోదనలు విని తిరిగి ఒక్కరినొక్కరు అలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లిం సోదరులకు పలువురు తెదేపా, వైసిపి నాయకులు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామ గ్రామాన రంజాన్ వేడుకలు.



ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు

రాయదుర్గం రూరల్, మార్చి 31 ప్రభాతవార్త:

మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో సోమవారం రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులు ఘనంగా పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని జుంజిరాంపల్లి, దేవరెడ్డిపల్లి, వంద్రవన్నూరు, ఆవులదట్ల తదితర గ్రామాల్లో ఉన్న ముస్లిం సోదరులు ఉదయాన్నే నూతన వస్త్రాలు ధరించి ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేపట్టి ఒకరినొక్కరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు

డి.హీరేహాళ్, మార్చి 31 ప్రభాతవార్త:



శుభాకాంక్షలు తెలుపుకుంటున్న ముస్లిం సోదరులు

డి.హీరేహాళ్ మండల పరిధిలోను మరియు మండల కేంద్రంలో ఉన్న ముస్లిం సోదరులు సోమవారం రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉదయాన్నే స్నానాలు ఆచరించి గ్రామాల సమీపాన ఉన్న ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మతవలీలు బోధించిన బోధనలు విని అక్కడి నుండి గ్రామాల్లోకి చేరుకొని ఒక్కరిక్కొరు రంజాన్ ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఖాసీంపీర, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## అక్కమ్మ జాతరకి పెద్ద సంఖ్యలో జ్యోతుల సమర్పణ

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 31 ప్రభాతవార్త:



జ్యోతులను సమర్పిస్తున్న భక్తులు

అక్కమ్మ జాతరకి జ్యోతు లను ఆలయానికి ఊరేగింపుగా తీసుకువచ్చి తమ మొక్కుబడు లను భక్తిశ్రద్ధలతో ఉపవాసాల తో అమ్మవారికి నిష్టగా వచ్చి మొక్కులు తీర్చుకుంటున్నారు. సోమ వారం అక్కమ్మ జాతర సందర్భంగా కళ్యాణదుర్గం పట్టణంతో పాటు మండలం లోని వివిధ గ్రామాల్లో ఉన్న అమ్మవారి భక్తులు ఆయా గ్రామాల నుండి జ్యోతులను పాద యాత్రగా ఊరేగింపుతో వచ్చి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు ఎండలు ఎక్కువగా ఉండడంతో రోడ్డు ఇరువైపులా అనేక సంస్థల వారు సేవా కార్యక్రమంలో భాగంగా మంచి నీరు,మజ్జిగ పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు సంతోషం వ్యక్తం చేశారు.

## గుండెపోటుతో సచివాలయ ఉద్యోగి మృతి

అనంతపురం రూరల్, మార్చి 31 ప్రభాతవార్త



శ్రీపతి ఫైల్ ఫోటో

అనంత రూరల్ మండలం, కామారుపల్లి సచివాలయంలో సంక్షేమ మరియు విద్యా సహాయకుడిగా పనిచేయుచున్న మాసినేని శ్రీపతి సోమవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో గుండెపోటుతో హఠాత్ మరణం చెందాడు. శ్రీపతి మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎంపీడిఓ దివాకర్, ఎంఈఓ వెంకటస్వామి, ఈఓఆర్‌డి వెంకట నాయుడు, కామారపల్లి లో పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహించిన గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి హిదయాతుల్లా, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు,సాటి సచివాలయ ఉద్యోగులు తీవ్ర దిగ్భ్రాంతికి గురై వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతుని సొంత ఊరు రాప్తాడు మండలం పుల్లలరేవు గ్రామం తనకు భార్య ఇద్దరు పిల్లలు కలరు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



ముస్లింలు నమాజ్ చేస్తున్న దృశ్యం

గుత్తి, మార్చి 31 ప్రభాతవార్త

గుత్తి, గుత్తి ఆర్ఎస్ పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో సోమవారం ముస్లింలు పవిత్రమైన ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. నెల రోజులుగా కఠిన ఉపవాస దీక్షలను ముగించుకొని ముస్లింలు ఈ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఆయా ఈద్గా మైదానాల్లో సామూహికంగా నమాజ్ నిర్వహించుకున్నారు. పట్టణంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు, గుత్తి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ సామూహిక నమాజులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖబరస్తాన్‌లో సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా ఈద్గా మైదానంలో ఇసుక తరలించి భక్తులకు ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## అదృశ్యమైన బాలుడు

**- అరగంటలో ఆచూకీ కనుగొన్న పోలీసులు**



బాలున్ని అప్పగిస్తున్న దృశ్యం

గుత్తి, మార్చి 31 ప్రభాతవార్త

రంజాన్ వేడుకలను పురస్కరించుకొని నమాజ్‌కు వచ్చిన ఓ బాలుడు అదృశ్యం కాగా, అరగంటలోనే గుత్తి పోలీసులు ఆ బాలుడి ఆచూకీని కనుగొని సంరక్షకులకు అప్పగించారు. వివరాలు ఇలా వున్నాయి.. తాడిపత్రి మండలం సజ్జలదిన్నె గ్రామానికి చెందిన యూసఫ్‌బాష, జులేఖల కుమారుడు లాల్‌కాశీం పండుగ కోసం పెద్దవడుగూరు మండలం కాసేపల్లి గ్రామానికి చెందిన తన మేనమామ కమల్‌బాష ఇంటికి వచ్చాడు. సోమవారం స్థానిక ఈద్గా మైదానంలో నమాజ్ కోసం తన మేనమామతో కలిసి వచ్చాడు. ఆ జన సందోహంలో తప్పిపోయాడు. అందిన ఫిర్యాదు మేరకు సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. చివరకు బాలున్ని అనంతపురం రోడ్డులో కనుగొని అతని మేనమామకు అప్పగించారు. దీంతో పోలీసులను ప్రజలు అభినందించారు.

## గ్రామీణ క్రీడల రసవత్తర పోటీలు

**- విజేతలకు బహుమతులు అందజేత**

విడపనకల్లు,మార్చి 31, ప్రభాతవార్త



విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

శ్రీ విశ్వవసు నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకుని మండల కేంద్రంలో సోమవారం ఎద్దుల పందేలు ఘనంగా నిర్వహించారు. ఉత్సాహంగా సాగిన ఈ పోటీల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజేతలను అభినందించారు. పందెం పోటీలు హోరాహోరీగా సాగి, ఉప్పర కార్తీక్ ఎద్దులు ప్రథమస్థానంలో నిలిచాయి. విజేతగా నిలిచిన ఆయనకు రూ.5 వేల నగదు బహుమతి అందజేశారు. బోయ వీరాంజిని ఎద్దులు ద్వితీయస్థానం సాధించగా, వారికి రూ.3 వేల నగదు బహుమతి అందించారు. బోయ రాజు ఎద్దులు తృతీయస్థానంలో నిలిచి రూ.2 వేల నగదు ప్రోత్సాహకాన్ని పొందాయి. ఈ బహుమతులను బోయ రుద్ర విజేతలకు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ప్రతీ ఏడాది ఉగాది పండుగ సందర్భంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు భారీ సంఖ్యలో హాజరై పోటీలను ఆస్వాదించడం ఆనందకరమని పేర్కొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లిం సోదరులు

కణేకల్లు, మార్చి 31 ప్రభాతవార్త:

కణేకల్లులో రంజాన్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం ముస్లిం సోదరులందరూ కబరస్తానికి వెళ్లి ఆలహా ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం సోదరులు, సంవత్సరానికి వచ్చే ఒకసారి ఈ పవిత్రమైన రంజాన్ పండుగ కోసం అందరూ ఎదురు చూస్తుంటారు. రంజాన్ నెలలో ఆకాశంలో నెలవంక కనబడగానే రంజాన్ ఉపవాస దీక్షకు ప్రారంబిస్తారు. మత సామరస్యానికి సహృదయానికి సర్వ మానవ సమానత్వానికి ప్రత్యేకంగా ఈ రంజాన్ పండుగను జరుపుకుంటారు. ముస్లిం సోదరులు, ఈ రంజాన్ ఉపవాస దీక్ష 30రోజుల పవిత్రమైన రంజాన్ నెల పాటిస్తారు. ఈ రంజాన్ మాసంలో చివరి రోజైన ముస్లిం సోదరులందరూ కబరస్తాన్ కు వెళ్లి పవిత్రమైన అల్లాహ్ కోసం తమ నమాజ్‌ను నిర్వహించిన తర్వాత ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకుంటారు.

## మత సామరస్యాన్ని చాటిన చియ్యేడు గ్రామ ముస్లిం కుటుంబాలు



రంజాన్ సందర్భంగా ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు.

అనంతపురం రూరల్ మార్చి 31 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం చియ్యేడు గ్రామ ముస్లింలకు పవిత్ర మాసం అయినా రంజాన్ మాసం ముస్లిమ్ కుటుంబాలు మత సామరస్యాన్ని చాటాయి. గ్రామంలో ఉగాది, శ్రీరామ నవమి, వానభోజనాలు మరియు గంధం పూజ అయిపోయే వరకు కౌసు (మాంసాహారం) గ్రామంలో కలవకూడదు అని గ్రామ పెద్దలు నిర్ణయించారు. అందుకు గ్రామంలో ముస్లిం కుటుంబాలు గ్రామ పెద్దల నిర్ణయాన్ని అంగుకరించడంతో గ్రామ ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## కమ్యూనిస్టు యోధుడు తమ్మినేని రంగన్న పోరాటం స్ఫూర్తిదాయకం..!

**-7వ వర్ధంతి కార్యక్రమంలో సీపీఐ, అనుబంధ సంఘాల నాయకులు**



సీపీఐ కార్యాలయంలో కమ్యూనిస్టు యోధుడు ఛాయాపురం రంగన్న చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న తనయుడు, సీపీఐ నాయకుల దృశ్యం

ఉరవకొండ, మార్చి 31 ప్రభాతవార్త

దివంగత కమ్యూనిస్టు యోధుడు ఛాయాపురం తమ్మినేని రంగన్న సేవలు స్పూర్తిదాయకం, ఆదర్శప్రాయమని వక్తలు పేర్కొన్నారు. పట్టణంలోని ఐదుకల్లు సదాశివన్ భవనంలో సోమవారం తమ్మినేని రంగన్న 7వ వర్ధంతి సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జి.మల్లికార్జున అధ్యక్షతన ఘనంగా జరుగగా ఛాయాపురం రంగన్న తనయుడు తమ్మినేని రాజశేఖర్, సీపీఐ, ఇతర పార్టీలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఛాయాపురం రంగన్న చిత్రపటానికి పూలమావేసి పూజలు నిర్వహించారు. అంతకుముందు వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామంలో తమ్మినేని రంగన్న స్మారక స్థూపంవద్ద తనయుడితోపాటు సీపీఐ ఇతర సంఘాల నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయా కార్య క్రమాల్లో వక్తలు మాట్లాడుతూ ఛాయాపురం గ్రామానికి రంగన్న 6 సార్లు సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికై సేవలందించడం సామాన్యమైన విషయం కాదన్నారు. రాకెట్ల నారాయణరెడ్డి, ప్యాపిలి కోటిరెడ్డి తదితరులతో కలిసి రంగన్న పేదల పక్షాన భూపోరాటాలు చేశారని కొనియాడారు. నేటితరం కమ్యూనిస్టులు ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. తనయుడు తమ్మనేని రాజశేఖర్ మాట్లాడుతూ ఇదివరకే రంగన్న జ్ఞాపకార్థం ప్రభుత్వాసుపత్రికి వచ్చే రోగులకు నిత్యాన్నదాన కార్యక్రమం నిర్వహించామని, రంగన్న స్మారక ట్రస్టు ద్వారా రాబోవు రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాకెట్ల అశోక్‌కుమార్, సీపీఐ సీనియర్ నాయకులు హోతూరు శ్రీధర్, గెన్నే మల్లేసి, పురిడి తిప్పయ్య, విడపనకల్లు చెన్నరాయుడు, చక్రధర్, హరిజన హాస్టల్ కమిటీ నాయకులు పాల్తూరు ఆనంద్‌రాజ్, సీపీఐ మాజీ నాయకులు పాటిల్ నిరంజన్‌గౌడ్, ఏఐవైఎఫ్ నాయకులు నవీన్‌బాబు, వేణు, నరేష్, రాంచరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బసవేశ్వర జయంతిను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

**-గవిమఠం ఉత్తరాధికారి జగద్గురు డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి**




సమావేశంలో మాట్లాడుతున్న గవిమఠ సంస్థానం ఉత్తరాధికారి జగద్గురు డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి

ఉరవకొండ, మార్చి 31 ప్రభాతవార్త

హిందూ ధర్మాన్ని, వీరశైవ ధర్మాన్ని తన వేలాది ప్రవచనాల ద్వారా విస్తృతంగా ప్రచారంచేసి జాతిని జాగృతం చేసిన బసవేశ్వరుని జయంతిను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ప్రసిద్ధ గవిమఠ సంస్థానం ఉత్తరాధికారి జగద్గురు డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి కోరారు. పట్టణంలోని వీరశైవ కళ్యాణ మండపంలో సోమవారం జరిగిన ఉరవకొండ నియోజకవర్గ వీరశైవ సంక్షేమ సమాజం కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తరాధికారి జగద్గురు డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి మాట్లాడుతూ బసవేశ్వరులు 12వ శతాబ్ధంలోనే కుల మతాలు, స్త్రీ, పురుషులందరూ సమానమేనని చాటి చెప్పారన్నారు. బసవేశ్వరుని జయంతిను తెలంగాణ, కర్నాటక, మహారాష్ట్ర రాష్ట్రాల్లో ఆయా ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహిస్తున్నాయని అన్నారు. వీరశైవ సంక్షేమ సమాజం బాధ్యులు మాట్లాడుతూ బసవ జయంతి సందర్భంగా నిర్వహించే ర్యాలీలో వీరశైవులందరూ పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. అదేరోజు నిర్వహించే కార్యక్రమంలో 10వ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన వీరశైవ విద్యార్థులకు, ప్రతిభా పురస్కారాలు, వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన ఉగాది-2025 ఉత్సవాల్లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉగాది పురస్కారాన్ని అందుకున్న వజ్రకరూరు మండలం జరుట్ల రామలింగేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకులు మఠం నాగరాజుస్వామిను వీరశైవ సంక్షేమ సమాజం తరపున శాలువాకప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సంక్షేమ సమాజం నాయకులు చంద్రిక మల్లికార్జున, పాటిల్ నాగన్నగౌడ్, పాటిల్ నిరంజన్‌గౌడ్, గంగవరం ప్రసాద్, దిద్దేకుంట భాస్కర్‌రెడ్డి, సత్యనారాయణ, బొజ్జప్ప, తట్రకల్లు నాగేంద్ర, టీచర్ లోకేష్, వెలిగొండ గంగాధర్, దేశాయి వీరేష్, మోపిడి చంద్రమౌళీ, రాజేష్‌స్వామి, శివస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అక్కులప్పకు జాతీయ ఉత్తమ సేవా రత్న అవార్డు

**-శుభాకాంక్షలు తెలిపిన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కౌకుంట్ల రవి**



జాతీయ ఉత్తమ సేవా రత్న అవార్డును అందుకొంటున్న డాక్టర్ హెచ్.అక్కులప్ప

ఉరవకొండ, మార్చి 31 ప్రభాతవార్త

ఎంఆర్‌పీఎస్ రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి డాక్టర్ హెచ్.అక్కులప్ప ఉగాది పండుగను పురస్కరించుకొని సర్వజన మందిర్ విజయవాడలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో జాతీయ ఉత్తమ సేవా రత్న అవార్డును అందుకున్నారు. ఆయన అవార్డు అందుకోవడంపై ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ డివిజినల్ సభ్యులు కౌకుంట్ల రవి, ఎంఆర్‌పీఎస్ తాలుకా అధ్యక్షులు రాంపురం చెన్నప్ప, ప్రధాన కార్యదర్శి కౌకుంట్ల సురేష్ శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ హెచ్.అక్కులప్ప ఎంఆర్‌పీఎస్ జాతీయ అధ్యక్షులు ఆర్.జె.ప్రకాష్ నాయకత్వంలో సమితిను మరింత బలోపేతం చేస్తూ మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు.

## గురుశాంతేశ్వరస్వామి ఆలయంలో లోకకళ్యాణార్థం ప్రత్యేక పూజలు

ఉరవకొండ, మార్చి 31 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలోగల ఉరవకొండ గవిమఠ సంస్థానం శాఖా మఠంలో వెలసిన గురుశాంతేశ్వరస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం ఛైత్ర శుద్ధ విదియ సోమవారం లోక కళా ్యణార్థం ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు మఠం యోగేశ్వరస్వామి, మఠం మణికంఠస్వామి ఆధ్వర్యంలో ఉదయం సు ప్రభాత సేవ, అనంతరం స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం, గణపతి, రుద్ర హోమాలు నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. మధ్యాన్నం ఆలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం కొనసాగింది.

